క్లుప్తంగా

రేషన్‌షాపు ప్రారంభం



సరుకులు అందజేస్తున్న జెడ్పీటీసీ

మునిపల్లి(అందోల్): మండల పరిధిలోని ఖమ్మంపల్లిలో నూతనంగా రేషన్ షాపును జెడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ సహకారంతో రేషన్‌షాపు మంజూరు చేయించారన్నారు. రేషన్ డీలర్‌గా పట్లోళ్ల ఫైసల్‌పటేల్ ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శాంతమ్మ, వార్డుసభ్యులు నరేష్, రాజేందర్‌తో పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై రైతులకు శిక్షణ



సేంద్రియ ఎరువుల తయారీపై శిక్షణ ఇస్తున్న శాస్త్రవేత్త

న్యాల్‌కల్(జహీరాబాద్): న్యాల్‌కల్, ఝరాసంగం మండలాల పరిధిలోని మెట్లకుంట, రేజింతల్, ఎల్గోయి, పొట్పల్లి, అల్గోల్ గ్రామాల్లో డీడీఎస్, కేవీకే వ్యవసాయ శాస్త్రవేత్త స్నేహలత ఆధ్వర్యంలో బుధవారం మహిళా రైతులకు సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా భూసార నిపుణుడు స్వామి మాట్లాడుతూ సేంద్రియ ఎరువులు, కషాయాల వినియోగంతో భూమిని ఆరోగ్యవంతంగా ఉంచవచ్చన్నారు. ద్రవ జీవామృతం, ఘన జీవామృతం, పంచగవ్య తయారీ విధానం, పంచ గవ్యలో ఉండే పోషకాలపై ప్రత్యక్షంగా రైతులకు వివరించారు. దశపర్ని కషాయం తయారు విధానం, పుల్లటి పెరుగు ద్రావణం, పెంట ఎరువుతో కలిగే ప్రయోజనాలు, విత్తన శుద్ధి ప్రయోజనాలు, తదితర అంశాలపై శాస్త్రవేత్త స్నేహలత అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీడీఎస్ ప్రతినిధులు, బాలన్న, నర్సమ్మ, మంజులమ్మ, ఆయా గ్రామాలకు చెందిన మహిళా రైతులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



వాహనదారులకు జరిమానా విధిస్తున్న అధికారులు

నారాయణఖేడ్: నిబంధనలకు విరుద్ధంగా సామర్థ్యాన్ని మించి ప్రయాణికులను తరలించే వాహనదారులపై చర్యలు తప్పవని జహీరాబాద్ రవాణాశాఖ ఎంవీఐ లావణ్య అన్నారు. నారాయణఖేడ్ పట్టణ శివారులో బుధవారం జహీరాబాద్ రూట్‌లో స్థానిక ఆర్టీసీ డీఎం మల్లేశయ్యతో కలిసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సామర్థ్యానికి మించి ప్రయాణికులను తరలిస్తున్న ఆటోలు, జీపులు తదితర వాటి యజమానులకు జరిమానా విధించారు. తనిఖీలలో ఆర్టీసీ పీఆర్‌ఓ పాండు, ఎస్‌డీఐ భాస్కర్, కానిస్టేబుల్ శివకుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న వీఓఏలు

నారాయణఖేడ్: సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ నారాయణఖేడ్ డివిజన్ పరిధిలో వీఓఏలు ఖేడ్ క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ఖేడ్ మండలం సీతారాం తండాకు చెందిన గోమానాయక్‌కు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ.36వేల చెక్కును, పిప్రి గ్రామానికి చెందిన లబ్ధిదారుకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్‌నాయక్, సర్పంచ్ రాజునాయక్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీ అందజేత

రామచంద్రాపురం(పటాన్‌చెరు): నిరుపేదలకు అండగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేడ్కర్ కాలనీకు చెందిన శంకరయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.లక్ష ఎల్‌ఓసీ పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సర్కార్ విద్యార్థుల ప్రభంజనం

- 'పది'లో ఉత్తమ ఫలితాలు
- ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే పెరిగిన ఉత్తీర్ణత శాతం
- విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు



రామచంద్రాపురం ప్రభుత్వ మోడల్ స్కూల్



రామకృష్ణ (10జీపీఏ)



జనని (10జీపీఏ)



ఐశ్వర్య (10జీపీఏ)



లక్ష్మి (10జీపీఏ)

రామచంద్రాపురం(పటాన్‌చెరు) తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెలలో ప్రభుత్వ మోడల్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. విద్యార్థిని జనని 10జీపీఏ, స్వాతి 9.8 జీపీఏ, ప్రవీణహాసిని 9.7జీపీఏ సాధించారు. రక్షిత, ప్రణయ, కీర్తన 9.5జీపీఏ సాధించగా సాయిదీప్తి, శృతి, ప్రసన్న 9.3 జీపీఏ కావ్య 9.2 జీపీఏ సాధించారు.

పటాన్‌చెరు టౌన్: పదో తరగతి ఫలితాల్లో పటాన్‌చెరు, అమీన్‌పూర్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. పటాన్‌చెరు మండలంలో 697 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 655 మంది ఉత్తీర్ణులై 93.97 శాతం పాస్ అయ్యారు. లక్డారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని సిరి 9.8 సాధించి మండల టాపర్‌గా నిలిచింది. అమీన్‌పూర్ మండలంలో 165 పరీక్ష రాయగా 161 మంది ఉత్తీర్ణత సాధించారు.

బాలికలదే హవా

జహీరాబాద్ టౌన్: పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలికలే టాపర్‌లుగా నిలిచారు. ప్రభుత్వ పాఠశాలల్లో 1117 మంది పరీక్షలు రాయగా 1066 మంది ఉత్తీర్ణులైయ్యారు. ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు 2456 మంది పరీక్షలకు హాజరుకాగా 2400 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ తెలిపారు.

మనూరు(నారాయణఖేడ్): మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలల్లోని పదోతరగతి విద్యార్థులు వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. 43మంది విద్యార్థులకు ఆరుగురు పదికి పది ర్యాంకులు రాగా 37మంది విద్యార్థులు ఇతర ర్యాంకులు సాధించి వందశాతం ఉత్తీర్ణత సాధించారు. నాగల్‌గిద్ద మండల ఉన్నత పాఠశాలల్లో 35మంది విద్యార్థులకు ఒక్క విద్యార్థి మాత్రమే 10 జీపీఏ సాధించాడు.

నారాయణఖేడ్: పదో తరగతి ఫలితాల్లో 99.33 శాతం నమోదైనట్లు ఎంఈవో విశ్వనాథం తెలిపారు. నారాయణఖేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గూడూరు ఐశ్వర్య, శేరి స్వాతి, అవుటి సాయివరప్రసాద్, ఖేడ్ గిరిజన బాలుర గురుకులానికి చెందిన మహిపాల్, సాంఘిక సంక్షేమ బాలుర గురుకులానికి చెందిన కృష్ణ, మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకులానికి చెందిన సాయిప్రదీప్, సాయిమాధవర్, బాలకృష్ణ 10 జీపీఏ సాధించారు.

మునిపల్లి(అందోల్): పది ఫలితాల్లో జడ్పీహెచ్‌ఎస్ మునిపల్లి, కంకోల్, బుదేరా, తాటిపల్లి, పెద్దగోపులారం, ఖమ్మంపల్లి, మెళసంగ్యం, కంకోల్ ఉర్దూమీడియం, లింగంపల్లి గురుకుల పాఠశాల, మునిపల్లి మోడల్ స్కూల్, తాటిపల్లి కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో వందశాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అంతారం 93.33శాతం, పద్దలోడి (లోనికలాన్) 92.59శాతం, మల్లికార్జునపల్లి 92.31 శాతం, పెద్దచల్మెడ 80 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ప్రభుత్వ మోడల్ పాఠశాల 98.98 ఉత్తీర్ణత శాతంతో మొదటిస్థానంలో నిలిచింది. బీహెచ్‌ఈఎల్ జిల్లా పరిషత్ పాఠశాల 95.93 ఉత్తీర్ణత శాతంతో రెండోవ స్థానంలో నిలిచింది. రామచంద్రాపురం జిల్లా పరిషత్ పాఠశాల 91.35 ఉత్తీర్ణత శాతం, వెలిమెల జిల్లా పరిషత్ పాఠశాల 28.57 ఉత్తీర్ణత శాతం, తెల్లాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల 63.83 ఉత్తీర్ణత శాతం, కొల్లూర్ జిల్లా పరిషత్ పాఠశాల 25శాతం ఉత్తీర్ణత శాతం, ఈదుల నాగులపల్లి జిల్లా పరిషత్ పాఠశాల 45.45 శాతం, కస్తూర్బా పాఠశాల 70.45 ఉత్తీర్ణత శాతం సాధించాయి.

రాయికోడ్(అందోల్): మండలంలోని 9 ప్రభుత్వ, 2 ప్రైవేటు పాఠశాలలకు చెందిన 413 మంది విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు. ఆయా పాఠశాలల నుంచి మొత్తం 426 మంది పది విద్యార్థులు పరీక్షలు రాయగా 13 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. 97 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు.

వట్‌పల్లి(అందోల్): పదోతరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు మండల ఇన్‌చార్జి ఎంఈఓ క్రిష్ణ తెలిపారు. మండలంలో 264 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 263 మంది ఉత్తీర్ణత సాధించారు. ఆరుగురు విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. మర్వెల్లి పాఠశాలకు చెందిన వైష్ణవి, ప్రశాంతి, రామక్రిష్ణ, స్వాత్విక, దేవునూర్ పాఠశాలలో మధులత, ఖాదిరాబాద్ పాఠశాలలో నిఖిత 10 జీపీఏ సాధించారు.

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ఆత్మకూర్, కోనాపూర్, పెద్దాపూర్, వెల్టూర్, వెంకటాపూర్, ఆరూర్, బొబ్బిలిగామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు వందశాతం ఫలితాలు సాధించాయి.

హత్నూర(సంగారెడ్డి): మండలంలో 13 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉండగా 8 పాఠశాలలు కాసాల, హత్నూర (బాలుర), కొన్యాల, చింతలచెరువు, వడ్డేపల్లి, నాగారం, బోరపట్ల, సికిందలాపూర్ 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. దౌల్తాబాద్ 98, పన్యాల 99, సిరిపుర 99, హత్నూర బాలికలు 98, తురకల ఖానాపూర్ 98, కేజీబీవీ 97శాతం ఉత్తీర్ణత సాధించాయి. గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్ 100శాతం ఉత్తీర్ణత సాధించాయి.

ఝరాసంగం(జహీరాబాద్): పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మండలంలో 99.5 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు. వివిధ పాఠశాలల్లో 421 మంది పరీక్షలు రాయగా 419 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 12 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారు.

న్యాల్‌కల్(జహీరాబాద్): మండలంలోని విద్యార్థుల్లో 95 శాతం పదవ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని 8 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 393 మంది పరీక్షలు రాయగా 373 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. రేజింతల్, మెటల్‌కుంట, చాల్కి గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు.

కోహీర్(జహీరాబాద్): పదో తరగతి పరీక్షల్లో మండలంలోని 11 పాఠశాలలకు చెందిన 499 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 98.40 శాతంతో 491 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓ శంకర్ తెలిపారు. కోహీర్ పట్టణంలోని జెడ్పీజీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థినులు 86 మంది పరీక్ష రాయగా అందరూ పాసైయ్యారన్నారు. జెడ్పీహెచ్‌ఎస్ గురుజువాడ పాఠశాల విద్యార్థులు 29 మంది, జెడ్పీహెచ్‌ఎస్ కవేలి విద్యార్థులు 17 మంది, టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ (బాలురు) 69 మంది, తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు 27 మంది, జీఎంఆర్ దిగ్వాల్ 18 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ శంకర్ తెలిపారు. జెడ్పీ హెచ్‌ఎస్ దిగ్వాల్ పాఠశాల విద్యార్థులు 106 మంది పరీక్ష రాయగా 104 మంది పాసయ్యారని తెలిపారు. జెడ్పీహెచ్‌ఎస్ బిలాల్‌పూర్ విద్యార్థులు 45 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 45 మందికి గాను 43 మంది పాసైయ్యారని తెలిపారు. జెడ్పీహెచ్‌ఎస్ గొడిగార్‌పల్లి విద్యార్థులు 13 మంది పరీక్ష రాయగా 12 మంది పాసైయ్యారన్నారు. జెడ్పీహెచ్‌ఎస్ కోహీర్ 60 మంది పరీక్ష రాయగా 59 మంది పాసైయ్యారన్నారు. జెడ్పీహెచ్‌ఎస్ దిగ్వాల్ విద్యార్థి సంజయ్ టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ విద్యార్థి సాయిరాం, మైనార్టీ బాలికల గురుకుల విద్యార్థులు సుష్మ, నిలోఫర్ ఫాతిమా 9.7 జీపీఏ సాధించారు. మండలంలోని ఏడు పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణతను సాధించాయని ఎంఈఓ తెలిపారు.

జోగిపేట(అందోల్): మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన మొత్తం 920 మంది విద్యార్థులకు 919 మంది విద్యార్థులు పాస్ అయినట్లు వీరిలో 18 మంది విద్యార్థులకు 10 జీపీఏ వచ్చినట్లు ఎంఈఓ కృష్ణ తెలిపారు. సాయికృష్ణవేణి టాలెంట్ స్కూల్లో మొత్తం 14 మందికి 10 జీపీఏ పాయింట్లు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ నాగరాజు తెలిపారు. పాఠశాలకు చెందిన అభిజ్ఞ, అంజలి, చిన్మయి, దీక్షిత, ధనుష్, హరిణి, ముకుంద్, నివేదిత, సాయి వర్షిని, సంజయ్, శివ సాత్విక్, శ్రీజ, సుస్మిత, వంశీ అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఆయన తెలిపారు. కేంబ్రిడ్జి ఉన్నత పాఠశాలలో నిహారిక, వేదశ్రీ 10 జీపీఏ పాయింట్లు వచ్చినట్లు పాఠశాల కరెస్పాండెంట్ విష్ణువర్ధన్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణరావు తెలిపారు. స్థానిక డాన్ బాస్కో పాఠశాలలో ఏడు మందికి 10 జీపీఏ వచ్చినట్లు ప్రిన్సిపాల్ దీన తెలిపారు.

కంది(సంగారెడ్డి): మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన లక్ష్మి 9.8జీపీఏ సాధించి మండలంలో టాపర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా లక్ష్మిని ప్రధానోపాధ్యాయురాలు వసంత అభినందించారు. చేర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు విష్ణువర్ధన్, అక్షిత, ఫిర్దోస్ ఫాతిమా, సంజన 9.7జీపీఏ సాధించారు.

సదాశివపేట(సంగారెడ్డి): పదో తరగతి ఫలితాల్లో మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో 95 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాల్లోని పదోతరగతి పరీక్షల ఫలితాల్లో నలుగురు విద్యార్థులకు 10 జీపీఏ, 18 ఉన్నత పాఠశాల్లో ఏడు పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ అంజయ్య తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూర్, పెద్దాపూర్, వెల్టూర్, వెంకటాపూర్, బొబ్బిలిగామ, ఆరూర్, మహాత్మ జ్యోతిరావుపూలే బీసీ, బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు దివ్య, తులసి, అక్షితలు 10 జీపీఏ సాధించారు. మైనార్టీ గురుకుల పాఠశాలలో చదువుతున్న వెంకట చైతన్య 10 జీపీఏ సాధించారు. 18 ప్రభుత్వ పాఠశాల్లో 718 విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 680 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా మిగతా 38 మంది విద్యార్థులు ఫేయిల్ అయ్యారని ఎంఈఓ తెలిపారు. పట్టణంలోని కాకతీయ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ఇద్దరు ఇప్పనూర్ శర్వాన్, మంగలి నందిని 10జీపీఏ సాధించారు. ఆక్స్‌పర్డ్ ఉన్నత పాఠశాలలో ఒక విద్యార్థి10జీపీఏ సాధించగా, జీపీఏ-9.8 ఇద్దరు, జీపీఏ-9.7 నలుగురు, జీపీఏ 9.0 పైగా 16 మంది విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల కరస్పాండెంట్లు ధారాసింగ్, కృష్ణారావు తెలిపారు.

ప్రజాసేవే ఎన్‌ఎంఆర్ యువసేన లక్ష్యం



ఎన్‌ఎంఆర్ యువసేనలో చేరినవారితో నీలం మధు

జిన్నారం(పటాన్‌చెరు): ప్రజా సేవే ఎన్‌ఎంఆర్ యువసేన లక్ష్యమని చిటుకుల్ సర్పంచ్ నీలం మధు అన్నారు. గుమ్మడిదల ఎంపీటీసీ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో పలువురు యువకులు బుధవారం ఎన్‌ఎంఆర్ యువసేనలో చేరారు. ఈ సందర్భంగా యువసేనలో చేరినవారికి నీలం మధు కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్‌ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై చాలామంది యువ సేనలో చేరేందుకు ముందుకు వస్తున్నారన్నారు. సంఘం అధ్యక్షులు గ్యారాల మల్లేశ్, స్థానికులు యాదమ్మ, పోచమ్మ, గోపాల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా పీవీ రావు జయంతి

కొండాపూర్(సంగారెడ్డి): మాల మహానాడు వ్యవస్థాపకులు పీవీ రావు 74వ జయంతిని సంగారెడ్డిలోని అంబేడ్కర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు జనార్ధన్, ఉపాధ్యక్షులు మల్లేశం ప్రధాన కార్యదర్శి మధుసూదన్, సీనియర్ నాయకులు విజయరావు, రిటైర్డ్ హెచ్‌ఎం మొగులయ్య, రిటైర్డ్ ఎస్సై పుండరీకం పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ క్రికెట్ టోర్నీలో దిగ్వాల్ జట్టు విజయం



కోహీర్(జహీరాబాద్): మండలంలోని పీచేర్యాగడి గ్రామంలో 10 రోజులుగా ఎంసీపీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాన్‌వెస్లీ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీలో దిగ్వాల్ జట్టు విజయం సాధించింది. ఈ సందర్భంగా బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు ఆనంత్ నవీన్‌కుమార్ విజేత జట్టుకు రూ.25 వేలు నగదుతో పాటు బహుమతిని అందజేశారు. రన్నర్‌గా నిలిచిన కోహీర్ జట్టుకు రూ.15 వేలతో పాటు కప్పు అందజేశారు. కార్యక్రమంలో ఎంసీపీ యూత్ సభ్యులు అవినాష్, జీపీ రాజు, ప్రశాంత్, నోవా సర్పంచ్ రవికిరణ్, ఎంపీటీసీ రాహుల్, పాల్గొన్నారు.

◆ విరాళం అందజేత



జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి గ్రామంలోని ఎల్లమ్మ, పోచమ్మ దేవాలయాల ఉత్సవాలకు చిట్కుల్ సర్పంచ్ నీలం మధు రూ.1.50లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఇందుకు సంబంధించిన నగదును ఎన్‌ఎంఆర్ యువసేన నాయకులు శంకర్, హరికృష్ణ, మహేష్, రాజు, బిక్షపతి ఆలయ నిర్వాహకులకు అందజేశారు.

◆ ఫ్లెక్సీలు చింపడం సరికాదు

పటాన్‌చెరు టౌన్: దైవకార్యం నేపథ్యంలో పటాన్‌చెరు డివిజన్‌లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు చింపడం సరికాదని కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ అన్నారు. బుధవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ పటాన్‌చెరు పట్టణంలోని జీపీ కాలనీలో నూతనంగా నిర్మించిన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాలను ఈ నెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తుతెలియని దుండగులు మంగళవారం రాత్రి చించివేయడం దారుణమన్నారు. ఫ్లెక్సీలు చింపిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని పటాన్‌చెరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

◆ నష్టపరిహారం అందజేత

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం పారిశ్రామిక వాడలోని జ్యోతి కాలనీకి చెందిన మురళీమాధవ్ కార్మికుడు మెట్రోకెమ్ పరిశ్రమలో విధులు నిర్వహించేవాడు. ఇటీవల విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న సమయంలో మార్గమధ్యలో అనారోగ్యానికి గురై మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ నాయకుడు, కౌన్సిలర్ చంద్రారెడ్డి పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి మృతి చెందిన మురళీమాధవ్ కుటుంబానికి రూ.9లక్షలు నష్టపరిహారం అందజేశారు. కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు, స్థానిక నాయకులు యాహాన్, వాసు, కిష్టయ్య పాల్గొన్నారు.

◆ ముగిసిన బ్రహ్మోత్సవాలు

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని వెంకటాపూర్ శివారులో వేంకటాచల దివ్య క్షేత్రంలో నాలుగు రోజులుగా కొనసాగుతున్న పద్మావతి గోద సమేత వేంకటేశ్వరస్వామి ప్రథమ వార్షికోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశం, సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

◆ వైఎస్‌ఆర్‌టీపీ నాయకుల ధర్నా



కొండాపూర్(సంగారెడ్డి): తడిసిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల పరిధిలోని మల్కాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రం ఎదుట వైయస్ఆర్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి లక్ష్మారెడ్డి సాయినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాలతో కురిసిన ధాన్యం వెంటనే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఆనంద్‌గౌడ్, ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

◆ విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలి



సదాశివపేట రూరల్(సంగారెడ్డి): విద్యార్థులు తమ లక్ష్య సాధనకు కృషి చేయాలని పద్మశాలి సంఘం అధ్యక్షులు గున్నాల శంకర్, చిల్వేరి వెంకటేశం, ఉప సర్పంచ్ శంకర్ అన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో ఎంపీసీలో 463మార్కులతో ప్రతిభను కనబర్చిన కొంశెట్‌పల్లి సంజయ్ రామస్వామిని బుధవారం వెంకటాపూర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా సంజయ్ రామస్వామికి ప్రోత్సాహక నగదు బహుమతిగా గ్రామానికి చెందిన కైరంకొండ మల్లేశం రూ.5వేలను అందజేశారు.

◆ అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ప్రారంభం

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని ఊట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన అయ్యప్పస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామివారి విగ్రహాన్ని ఊరేగించారు. మూడు రోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ శివరాజ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

◆ ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

పటాన్‌చెరు: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలోని జీపీ కాలనీలో నూతనంగా నిర్మించిన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో భాగంగా బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలకు భక్తులు తరలిరావాలన్నారు.

◆ 'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని గడ్డపోతారం గ్రామంలో బుధవారం కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ ప్రకాశ్‌చారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీ జానాబాయి, ఉపసర్పంచ్ మమత, ఈఓ నరేష్‌బాబు, డాక్టర్లు శ్రీలత, సంగమేశ్వర్, నాయకులు పెంటేష్, వీరేశంగౌడ్, మాణిక్యరావ్, శ్రీనివాస్‌చారి పాల్గొన్నారు.

◆ సీనియర్ సిటిజన్ రూల్స్ సైట్ ప్రారంభం

సంగారెడ్డిటౌన్: సీనియర్ సిటిజన్ నిర్వహణ సంక్షేమ చట్టం 2007 రూల్స్ సైట్‌ను ఆర్డీఓ నాగేష్ సంగారెడ్డి తహసీల్దార్ విజయ్‌కుమార్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

◆ కార్డియాక్ పేషెంట్స్ ఫోరమ్‌తో మేలు



సంగారెడ్డి మున్సిపాలిటీ: మల్లారెడ్డి, నారాయణ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ వారు నిర్వహిస్తున్న పేషెంట్స్ ఫోరమ్‌తో కార్డియాక్ పేషెంట్లకు మేలు చేకూరుతుందని మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ డాక్టర్ భద్రారెడ్డి అన్నారు. బుధవారం సంగారెడ్డిలోని శివ బ్యాంకెట్ హాల్లో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లోని ప్రముఖ ఆరోగ్య సంరక్షణ సంస్థల్లో ఒకటైన మల్లారెడ్డి, నారాయణ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ సంగారెడ్డి జిల్లాలో మొదటిసారిగా పేషెంట్స్ ఫోరమ్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఆసుపత్రి నుంచి సీనియర్ కార్డియాలజిస్టులు, కార్డియోథొరాసిక్ సర్జన్‌లతో సంభాషించడానికి కార్డియాక్ రోగులు వారి కుటుంబాలను ఒకచోట చేర్చడం ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. మరిన్ని వివరాలకు 9849020296 సంప్రదించాలన్నారు.

◆ తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి

జహీరాబాద్ టౌన్: తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వైఎస్‌ఆర్‌టీపీ నియోజకవర్గం కోఆర్డినేటర్ జోనా నరేష్ ప్రభుత్వాన్ని కోరారు. పార్టీ నాయకులతో కలిసి పట్టణంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సందర్శించారు. కార్యక్రమంలో నాయకులు మోజెస్, అజయ్‌కుమార్, సాలోమన్, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, బాలరాజ్ పాల్గొన్నారు.

◆ ఆలయ భూముల వేలం

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల మండలంలోని వీరన్నగూడెం గ్రామంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవాలయానికి సంబంధించి భూముల వేలాన్ని బుధవారం దేవాదాయ శాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దేవాలయానికి సంబంధించి 634, 635 సర్వే నంబర్‌లోని 21 ఎకరాల భూమిలో పంటను సాగుచేసి మూడేళ్లల్లో రూ.2.16లక్షలను దేవాలయానికి చెల్లించేందుకు హక్కులను రాంచందర్ సొంతం చేసుకున్నాడు. ఏడాది పాటు పార్కింగ్ హక్కులను రూ.3.05లక్షలకు సంజయ్ సొంతం చేసుకున్నాడు. కార్యక్రమంలో ఈఓ శశిధర్‌గుప్తా, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

◆ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం

మునిపల్లి(అందోల్): స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యమని సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. బుధవారం మునిపల్లిలో నూతనంగా నిర్మించిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంకును సర్పంచ్ రమేశ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు మీనాక్షి సాయికుమార్, మల్లిఖార్జున్ పాటీల్, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

◆ ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

కోహీర్(జహీరాబాద్): కోహీర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్‌లో 180 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 113 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ రావు తెలిపారు. బైపీసీ ఇంగ్లీషు మీడియం విద్యార్థి హైమన్ సాలేహా అత్యధికంగా 919 మార్కులు సాధించింది. ఇంటర్ మొదటి సంవత్సరంలో 135 మంది పరీక్షరాయగా 53 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైయ్యారు. బైపీసీ ఇంగ్లీషు మీడియం విద్యార్థి మహమ్మద్ సమీర్ అత్యధికంగా 409 మార్కులు సాధించారని తెలిపారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



పనులకు శంకుస్థాపన చేస్తున్న చింతా ప్రభాకర్

కంది(సంగారెడ్డి): రైతుల సంక్షేమమే లక్ష్యమని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కలివెముల, ఇంద్రకరణ్, చిద్రుప్పలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ సరళ పుల్లారెడ్డి, జెడ్పీటీసీ కొండల్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి కృషి

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): ప్రభుత్వం రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తోందని రాష్ట్ర చేనేత సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. మండల పరిధిలోని నిజాంపూర్ క్రాస్ రోడ్డు నుంచి వెల్టూర్ మీదుగా ముబారక్‌పూర్ గ్రామం వరకు రూ 2.65 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తొంట యాదమ్మకిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, సర్పంచులు పబ్బతి లక్ష్మారెడ్డి, నవీన్‌కుమార్, కుమార్, ఎంపీటీసీ మాధవరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు అంజన్న పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

సదాశివపేట(సంగారెడ్డి): ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. బుధవారం సదాశివపేట మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పీఏసీఎస్) ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తహశీల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీపీ తొంట యాదమ్మ, పీఏసీఎస్ చైర్మన్ పబ్బతి రత్నాకర్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అనిత, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు ఆంజనేయులు, పాల్గొన్నారు.

కొండాపూర్(సంగారెడ్డి): రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెలంగాణ హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని తొగర్‌పల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చింతా ప్రభాకర్ ప్రారంభించారు. డీసీసీబీ వైస్‌చైర్మన్ మాణిక్యం, పీఏసీఎస్ చైర్మన్ రాజు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు విఠల్, నాయకులు రుక్మోద్దిన్, ప్రకాశం, రాంచంద్రయ్య, శ్రీధర్‌రెడ్డి, పాండురంగం, రవి, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.